**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.12-04-2021.**

## పదవీ విరమణ చేసిన మరియు మృతి చెందిన హోంగార్డులకు ఆర్థిక సహాయం

**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారు**

గత కొంత కాలంగా విజయవాడ నగరంలో పనిచేస్తున్న హోంగార్డులలో ఎవరైనా మరణించినా లేక పదవీవిరమణ చేసినా వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక సహాయం ఉండదు కనుక, దీని వలన మరణించిన లేదా పదవీవిరమణ చేసిన హోంగార్డు కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆ కుటుంబాల వారు ఇబ్బందులు పడకుండా ఉండటానికి నగరంలో పనిచేస్తున్న హోంగార్డులు అందరూ కలిసి స్వచ్ఛందంగా వారికి వచ్చే వేతనం నుండి సదరు చనిపోయిన లేదా పదవీ విరమణ చేసిన వారి కుటుంబాలకు ఆర్థిక ఆసరా కల్పిస్తున్న విషయం విదితమే.

ఈ సందర్భంగా విజయవాడ నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్‌లలో 32 సం॥ల పాటు హోంగార్డులుగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన 1) కె.వెంకట సుబ్బారావు, హెచ్.జి-263 గారికి మరియు ది.26.02.2021వ తేదీన అనారోగ్యం కారణంగా మృతి చెందిన 2) ఎన్.కుమారి, డబ్ల్యూ.హెచ్.జి-639 గారి మనుమరాలు అయిన ఎమ్.సునీత గారికి ది.12.04.2021వ తేదీన పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం నందు పదవీ విరమణ చేసిన మరియు మృతి చెందిన హోంగార్డు కుటుంబాలకు పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారు ఒక్కొక్కరికి రూ.5 లక్షలు నగదు చెక్‌ను అందజేశారు.

ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి మేరి ప్రశాంతి గారు, హోంగార్డ్సు ఆర్.ఐ. శ్రీమతి శిరీష మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --